ప్రజాశక్తి

శనివారం 7 డిసెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

రాస్తారోకో చేస్తున్న పచ్చిమిర్చి రైతులు

పచ్చిమిర్చి 12 రూపాయలేనా.?

- మార్కెట్‌లో కిలో రూ.60కి అమ్ముతున్నారు..
- గిట్టుబాటు ధర కల్పించాలని
- కొమ్మాలపాడులో రైతుల రాస్తారోకో

ప్రజాశక్తి-సంతమాగులూరు

మార్కెట్‌లో కిలో పచ్చిమిర్చి రూ.60కి అమ్ముతున్నారని, తమకు మాత్రం రూ.12 మాత్రమే ఇస్తున్నారని, పచ్చిమిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని పచ్చిమిర్చి రైతులు రాస్తా రోకో చేశారు. మండలంలోని కొమ్మాలపాడు బస్టాండ్ సెంటర్‌లో శుక్రవారం సాయంత్రం పచ్చిమిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై 30 నిమిషాల పాటు బైటాయించారు. దీంతో రోడ్డుకిరువైపులా వాహనాల రాకపోకలు స్తంభించాయి. కొమ్మాలపాడు, పరిసర గ్రామాల రైతులు 15 రోజుల నుండి మిర్చి వ్యాపారులు, దళారుల మధ్య గిట్టుబాటు ధర లేక నలిగిపోతున్నారు. మిర్చిపై కనీసం మద్దతు ధర లేకుండా క్వింటా రూ.1200 నుంచి రూ.1300కు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. గత 15 రోజుల నుండి రైతులు తమ ఆవేదనను అధికారుల దృష్టికి తీసుకెళు తున్నప్పటికీ వారు ఇటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో రైతులు ఆగ్రహించి.. రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతుల నుద్దేశించి రైతుసంఘం నాయకులు ఖాదర్ బాషా మాట్లాడుతూ పక్క రాష్ట్రాలైన తమిళ నాడు, తెలంగాణ సుదూర పట్టణాలకు కొమ్మా లపాడు గ్రామం నుండి పచ్చిమిర్చి ఎగుమతి అవుతున్నాయన్నారు. అక్కడ ▶ 2లో

కూటమి ప్రభుత్వంలోనైనా..

జిల్లా సమగ్రాభివృద్ధి జరిగేనా.?

- జిల్లా అభివృద్ధికి ఏమైనా హామీలు లభించేనా ?
- నేడు బాపట్లలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్
- హాజరుకానున్న సిఎం చంద్రబాబు





ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక మొదటిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా కేంద్రమైన బాపట్లకు వస్తున్నారు. నూతన ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదీరిన అనంతరం ఆగస్టులో చేనేత దినోత్సవం సందర్భంగా చీరాలకు ముఖ్యమంత్రి రావలసి ఉంది. కానీ వాతావర ణం అనుకూలించక ఆనాటి పర్యటన రద్ద యింది. తరువాత గత సెప్టెంబర్ నెలలో వర దల కారణంగా ముంపునకు గురయిన లంక గ్రామాల పర్యటన కోసం జిల్లాలోని కొల్లూరు కు ముఖ్యమంత్రి రావలసి ఉంది. కారనీ ఆ పర్యటన కూడా రెండు సార్లు ఖరారయ్యి.. వాతావరణం అనుకూలించకనే రద్దయ్యింది. ముచ్చటగా మూ డోసారి శనివారం నాడు బాపట్లలో జరిగే మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రానున్నారు. ఇద్దరు ముఖ్య నేతలు బాపట్లకు రానున్న నేపథ్యంలో జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఏమైనా హామీలు లభిస్తాయా.? అన్న ఆశతో జిల్లా ప్రజలున్నారు. ఈ మేరకు ముఖ్య మంత్రిని కలసి వినతిపత్రాలు ఇచ్చేందుకు పలువురు ప్రజాసంఘాలు, రైతు సంఘాల నేతలు అనుమతులు కోరారు. జిల్లా ఏర్పడి రెండున్నరేళ్ళ కాలం పైగానే గడిచింది. అయినా జిల్లా సమగ్రాభివృద్ధికి వైసిపి ప్రభు త్వ హయాంలోని రెండేళ్ళ కాలంలో చేపట్టిన చర్యలు శూన్యం అనే చెప్పాలి. జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే విషయమై నిధుల కొరత జిల్లాను పట్టిపీడిస్తూ వచ్చింది.

వేధిస్తున్న పరిపాలనా భవనాల కొరత

జిల్లా ఏర్పడిన అనంతరం బాపట్లలో ఉన్న మానవ వనరుల కేంద్ర భవనాలు, క్వార్టర్లలో జిల్లా కార్యాలయాలు కొన్నింటిని ఏర్పాటు చేశారు. జిల్లాకు వచ్చిన అధి కారులు తమకు ఎక్కడ భవనాలు దొరికితే అక్కడ జిల్లా కార్యాలయాలు ఏర్పాటు చేసుకు న్నారు. నూతనంగా జిల్లా కార్యాలయ భవనాల కోసం స్థల సేకరణ నేటికీ జరగలేదు. ప్రస్తు తం కలెక్టరేట్ ఉన్న ప్రదేశంలోనే నూతన పరిపాలనా భవనాల నిర్మాణానికి కావలసిన స్థలం ఉంది. సమగ్రాభివృద్ధి చెందాలంటే రవా ణా, విద్య, వైద్యం, వ్యవసాయం, తాగునీరు లాంటి రంగాలపై దృష్టి పెట్టాలి. నిధుల మంజూరు జరగాలి. రానున్న కాలంలో జిల్లా అభివృద్ధికి ఉన్న అనుకూల అంశాల్లో పర్యాటక రంగం ఒకటి. జిల్లాలో 74 కిలోమీటర్ల మేర సముద్రతీరం ఉంది. సూర్యలంక నుంచి వాడరేవు, ▶ 3లో

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ సత్య, ఎమ్మెల్యే బిఎన్

అంబేద్కర్ జీవితం ఆదర్శనీయం

ఘన నివాళులర్పించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

▲ 8లో

భూసమస్యలే అధికం..

- ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు
- హాజరైన ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లాలో శుక్రవారం నాడు రెవెన్యూ సద స్సులు ప్రారంభమయ్యాయి. 38 మండలాల్లో సదస్సులు నిర్వహించారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్, జేసీతో పాటు ఆర్డీవోలు, తహశీల్దార్లు, యావత్తు రెవెన్యూ సిబ్బంది ఈ సదస్సుల్లో పాల్గొన్నారు. గ్రామాల్లో ఈ సదస్సులకు భూముల సమస్యలపైనే కోకొల్లలుగా అర్జీలు అందాయి. కలెక్టర్ అన్సారియా చీమకుర్తిలో ఇలపావులూరులో జరిగిన సదస్సులో ఎమ్మెల్యే బిఎన్.విజయ్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో భూసమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తు న్నట్లు వెల్లడించారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ మద్దిపాడు మండలం లింగంగుంట గ్రామంలో జరిగిన సదస్సులో పాల్గొని.. జనం నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ సోమ వారం నాడు వచ్చే గ్రీవెన్స్‌కు ఎక్కువశాతం రెవెన్యూ సమ స్యలే వస్తున్నాయన్నారు. అందుకే ఈ సదస్సులు నిర్వ హిస్తున్నట్లు వెల్ల డించారు. జిల్లాలో 826 గ్రామపంచాయతీల్లో సదస్సులు నిర్వహించేలా షెడ్యూల్ నిర్ణయిం చారు. శుక్రవారంనాడు జిల్లాలో 38 గ్రామ పంచాయతీల్లో సదస్సులు జరిగాయి. ఆన్‌లైన్ సమస్యలు, సర్వేనెంబర్ల తప్పిదాలు, రీసర్వే వల్ల వచ్చిన కొత్త సమస్యలు, పట్టాదారు పాసుపుస్తకాలు, సరిహద్దు వివాదాలు, రియల్‌ఎస్టేట్ వ్యాపారుల వల్ల వచ్చిన సమస్యలు, ప్లాట్ల వివాదాలు, అసైన్ భూముల సమస్యలు, 22ఏ కింద పెట్టిన భూముల వ్యవహారాలు, ఇలా చాలాకాలం గా పెండింగులో ఉన్న భూ సమస్యలన్నీ ఈ సదస్సుల్లో అర్జీల రూపంలో వస్తున్నాయి. జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో రీసర్వే చేపట్టారు. రీసర్వే వల్ల ఇప్పటికే 8,889 అర్జీలు వచ్చాయని కలెక్టర్ వెల్లడించారు. వీటన్నింటినీ పరిష్కారం చేయాల్సి ఉంది.

చీమకుర్తి, ఇలపావులూరులో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలు
(శుక్రవారం సాయంత్రం వరకు)

డివిజన్	అర్జీలు	పరిష్కారమైనవి	పెండింగ్
ఒంగోలు	273	1	272
కనిగిరి	230	0	23
మార్కాపురం	137	3	134
మొత్తం	**640**	**4**	**636**

ప్రజల ఆస్తుల రక్షణకు చర్యలు

- భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

అర్జీలు స్వీకరిస్తున్న రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి-రేపల్లె

అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలతో పాటు ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం బాధ్యత చేపట్టిందని, ఆ దిశగా చర్యలు చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రజల భూ సమస్యలను పరిష్కరించేం దుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందన్నారు. బాపట్ల జిల్లా, రేపల్లె మండలం, పేటేరు గ్రామంలో శు క్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు ప్రజల నుండి భూ సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరిం చారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 17 వేల రెవెన్యూ గ్రామాల్లో 33 రోజులపాటు సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసి అరాచకంగా భూములను అన్యాక్రాంతం చేసిందని ఆరోపిం చారు. మీ భూమి.. మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టును కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్ట్-2024 ప్రవేశపెట్టామని చెప్పారు. ప్రజలకు భూమితో ఉండే అను బంధం విడదీయరానిదని, ప్రతి కుటుంబానికీ భూమి అనేది ఒక భరోసా అని చెప్పారు. రాష్ట్రంలో 67 వేలకు పైచిలుకు భూ వివాదాలు ఉన్నాయని వివరించారు. గ్రామాల లో కబ్జాకు గురైన ప్రభుత్వ, ప్రైవేటు భూములు, అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములు, చుక్కల భూములు, షరతుగల, ఇనామ్ భూములు, రీ సర్వే అనంతరం తలె త్తిన భూవివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సుల ద్వారా అర్జీలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కోర్టు కేసులున్న ▶ 2లో

పచ్చిమిర్చి 12 రూపాయలేనా.?

(మొదటిపేజీ తరువాయి)

మాత్రం క్వింటా రూ.3 వేల రూపాయల నుంచి 5 వేల వరకు అమ్ముతూ దళారులు సొమ్ము చేసుకుంటున్నారని, ఇక్కడ మాత్రం రైతుల నోట మట్టి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ నియోజకవర్గంలోని రైతులకు అన్యాయం జరగకుండా కనీస మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లక్షల ఖర్చు చేసి మిర్చి సాగు చేసిన రైతులకు కనీస మద్దతు ధర కల్పించకపోతే రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి.. రైతులకు నచ్చజెప్పి.. ఆందోళన విరమించేలా చేశారు. కార్యక్రమంలో కొమ్మాలపాడు, మక్కెనవారిపాలెం, మామిళ్ళపల్లి, కుందుర్రు, రామాంజనేయపురం, ఏల్చూరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ప్రజల ఆస్తుల రక్షణకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

భూములు, ఇనామ్ భూములు, తహశీల్దార్, ఆర్డీవో, జేసీ, సీసీఎల్ఎ వద్ద అప్పీల్ ఉన్న కేసులు మినహా మిగిలిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తారని చెప్పారు. జగన్ పాలనలో ప్రజలు, రైతులు, సామాన్యుల భూములు నేతల పరమయ్యాయని విమర్శించారు. రెవెన్యూ అధికారులు కొందరు నాయకులతో కుమ్మక్కై భూముల రికార్డులను తారుమారు చేశారని ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారం పేరిట జగన్ సర్కారు భూముల సర్వే చేసింది గానీ, సర్వే అనంతరం గ్రామాల్లో ఎక్కడాలేని సరికొత్త భూ వివాదాలు తెరమీదకు వచ్చాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 471 లక్షల ఫిర్యాదులు ఒక్క రీసర్వే పైనే ఉన్నాయని గుర్తు చేశారు. రెవెన్యూ సదస్సుల్లో భాగంగా ఆయా గ్రామాల్లో జరిగే సభల్లో బాధితుల నుంచి భూ సమస్యలపై అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తారని చెప్పారు. భూవివాదాలను నివారించి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించటం ఈ సదస్సుల ఉద్దేశమని తెలిపారు. ఆక్రమణలతో భూములు కోల్పోయిన బాధితులకు అండగా ఉండి ప్రభుత్వం న్యాయం చేస్తుందన్న భరోసా కల్పించేలా సదస్సులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి శేషగిరిబాబు, ఆర్డీవో రామలక్ష్మి, తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బహిరంగ వేలం ప్రకటన

RCNO: 95/e/2023

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం, జయవరం గ్రామంలోని సర్వేనెం. 38-39 నందు గల చింతతోపు లోని 32 చింతచెట్లు ఫల సాయం బహిరంగ వేలం ద్వారా విక్రయించుటకు తేది 11-12-2024 న మధ్యాహ్నం 2:00 గం.లకు జయవరం గ్రామపంచాయతీ కార్యాలయమునందు వేలంపాట నిర్వహిం చబడను. సదరం వేలం పాటను ప్రభుత్వ మద్దతు ధర రూ :9500.00/- నిర్ణయించడం జరిగింది. ఈ వేలంపాటలో పాల్గొన్నదలచిన వారు ది: 11-12-2024 మధ్యాహ్నం1.00 గం.లోపు రిజిస్ట్రేషన్ ఫీజు రూ:1500/- చెల్లించి పాటలో పాల్లనగలరు. హెచ్చుపాడిన వారికి పాట మిగిలిన వారికి రిజిస్ట్రేషన్ ఫీజు వాపసు చెల్లించబడును.

ఇట్లు
సం//
పంచాయతీ సెక్రటరీ
జయవరం గ్రామపంచాయతీ, టంగుటూరు

KALAM B.Ed COLLEGE (B.Ed)
Kasipuram Road, KANIGIRI .(Prakasam(Dist) -523230.
(Recognised by N.C. T. E & Affiliated To Andhrakesari University)Website: www.kalamcollege.org,email: kalamcollegeskanigiri@gmail.com CELL:9640861116.

B.Ed. ADMISSIONS NOTIFICATION -2024
CATEGORY-B(25%)UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS(CATEGORY-A)

Applications are invited from Edcet-2024 qualified or Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2024-2026. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B seats. CAT-B ,spot admissions will be conducted at college from 07-12-2024 to 13-12-2024 Interested candidates may come with all original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 63 SEATS
EWS Quota - 10 seats

Secretary&correspondet:9640861116 **Principal :9912417759**

OMEGA COLLEGE OF EDUCATION(B.Ed)
PAMURU .(Prakasam(Dist) -523108. (Recognised by N. C. T. E & Affiliated To Andhrakesari University) Email: omegedu@gmail.com CELL:9704865889.

B.Ed. ADMISSIONS NOTIFICATION -2024
CATEGORY-B(25%)UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS(CATEGORY-A)

Applications are invited from Edcet-2024 qualified or Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2024-2026 Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B seats. CAT-B ,spot admissions will be conducted at college from 07-12-2024 to 13-12-2024 Interested candidates may come with all original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 72 SEATS
EWS Quota - 10 seats

Secretary&correspondet:9440479810. **Principal: 9704865889**

KAMALA COLLEGE OF EDUCATION (B.Ed)
(Recognised by N.C.T.E Bangalore, Affiliated to A.K.U. A.P)
Yallapuram (V), Markapur-523316, Prakasam. A.P. CODE: KMLA

Admission Notification for B.Ed 'A' & 'B' Category Seats Applications are Invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat-A / left over seats (Spot Admissions) for the Academic year 2024-25.

Category A Seats 75+10 (10%EWS)	**Total Vacancies**
Category B Seats 25	**110**

Apply along with relevant certificates copies should submit in college office on any working day or by online in college website / post / mail on or before 11.12.2024 for selection of Candidates.
Note: - Preference will be given to the A.P, State Candidates and left over seats will be allotted to the other State Candidates.

Cell: 9246464506, 9121214830, **Secretary&correspondet**

SRI RAJARAJESHWARI COLLEGE of EDUCTION
(Recognised by N.C.T.E. Affiliated by A.K.U,
ONGOLE GIDDALUR-523357,Prakasam(DT).

Admission Notification for B.Ed Categores-A & B Seats

Applications are invited from eligible Candidiates of with (or) with out EDCET-2024 or the Academic Year 2024- 2026 On (or) before 16-12-2024 Vacances Detail s are Categores-A & categores-B Seats

Contact Number: 9391914989 **PRINCIPAL**

ACHARYA COLLEGE OF EDUCATION
Kagithala gudem (V), Cumbum – 523 333, Prakasam (Dist)., AP.
(Recognised by N.C. T. E & Affiliated To Andhra Kesari University)
Website: www.acharyacollegeofeducation.in, Email: acharyabedcollege@gmail.com
CELL: 9885510345 , 7095202040

B.Ed. ADMISSIONS NOTIFICATION - 2024
CATEGORY-B(25%)UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS(CATEGORY-A

Applications are invited from EdCET-2024 qualified or Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2024-2026 Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B seats. CAT-B, Spot admissions will be conducted at college from 07-12-2024 to 13-12-2024. Interested candidates may come with all original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Principal : 7095202040

ANDHRA KESARI COLLEGE OF EDUCATION
Chakirala (V), Kanigiri (M) – 523 254, Prakasam (Dist)., AP.
(Recognised by N.C. T. E & Affiliated To Andhra Kesari University)
Website: www.andhrkesaricollegeofeducation.in, Email:andhrakesaribedcolege@gmail.com
CELL: 7095202040 , 9885510345

B.Ed. ADMISSIONS NOTIFICATION - 2024
CATEGORY-B(25%)UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS(CATEGORY-A)

Applications are invited from EdCET-2024 qualified or Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2024-2026 Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B seats. CAT-B, Spot admissions will be conducted at college from 07-12-2024 to 13-12-2024 Interested candidates may come with all original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Principal : 9885510345

ALPHA COLLEGE OF EDUCATION
Kothapeta , Kanighiri (M) – 523 230, Prakasam (Dist)., AP.
(Recognised by N.C. T. E & Affiliated To Andhra Kesari University)
Website: www.alphacollegeofeducation.in, Email: aalphabed7@gmail.com
CELL: 7095202040 , 9885510345

B.Ed. ADMISSIONS NOTIFICATION - 2024
CATEGORY-B(25%)UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS(CATEGORY-A)

Applications are invited from EdCET-2024 qualified or Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2024-2026 Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B seats. CAT-B, Spot admissions will be conducted at college from 07-12-2024 to 13-12-2024. Interested candidates may come with all original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Principal : 9885510345

ABR COLLEGE OF EDUCATION (B.Ed)
Chinalirlapadu (V) Kandukur Road, KANIGIRI (M), Prakasam(Dist) -523254
(Recognised by N.C. T. E & Affiliated To Andhrakesari University)
Website: www.//abrcedu.com, email: rasool3b@gmail.com CELL:9848448318,7989695676.

B.Ed. ADMISSIONS NOTIFICATION -2024
CATEGORY-B(25%)-UNDER MANAGEMENT QUOTA &
SPOT ADMISSIONS(CATEGORY-A)

Applications are invited from Edcet-2024 qualified or Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2024-2026. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee for CAT-B seats. CAT-B, spot admissions will be conducted at college from 07-12-2024 to 13-12-2024. Interested candidates may come with all original certificates and Tution fee.

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 74 SEATS
EWS Quota - 10 seats

PRINCIPAL:9848448318

పొలం డాక్యుమెంట్స్ పోయినవి

నా క్లైంటు అయినా చిటితోటి నరేంద్ర కుమార్ తండ్రి సుబ్బరాయుడు సంకు వారి గుంట కొత్తపట్నం మండలం ప్రకాశం జిల్లా . నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఈ క్రింది ప్రకటన ఇవ్వడమైనది. నా క్లైంట్ తాలూకు పొలం డాక్యుమెంట్లు మడనూరు గ్రామంలో సర్వే నెంబర్ 3/6 లో 97 సెంట్లు. దాని తాలూకా ఒరిజినల్ డాక్యుమెంట్స్ డాక్యుమెంట్స్ నెంబర్ 14 78/2002 తేదీ 13.5.2002 పోయినవి. కావున నా క్లైంట్స్ డాక్యుమెంట్స్ ఎవరికైనను దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు మూడు రోజుల లోపు తెలియ జేయగలరు.

ఇట్లు.
సన్నెబోయిన శ్రీనివాసులు,ఎం.కామ్,బిఎల్
అడ్వకేట్
మరియు కేంద్ర ప్రభుత్వ నోటరీ
మూలగుంటపాడు
శింగరాయకొండ
ఫోన్ నెంబర్ : **9848536488**

పబ్లిక్ నోటీసు
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు:
మార్కాపురం
ఐ.పి.నెం: 58/2023

కసినబోయిన చలమయ్య ..... పిటీషనర్
వర్సెస్
యర్రబోయిన వెంకటనారాయణ మరియు ముగ్గురు .... రెస్పాండెంట్లు

టు,
1వ రెస్పాండెంట్ : యర్రబోయిన వెంకటనారాయణ తండ్రి: నాగయ్య, నివాసం: 8వ వార్డు, నల్లబండ వీధి, గిద్దలూరు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

1వ రెస్పాండెంట్ అయిన మీపై, పిటీషనర్ అయిన కసినబోయిన చలమయ్య, దేవనగరము గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా వారు బాకీ తీర్చలేక తమరిపై ఇన్‌సాల్వెంట్ పిటీషన్ (దివాలా తీసిన పిటీషన్) మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఐ.పి. నెం: 58/2023గా పిటీషన్ వేసినారు. 1వ రెస్పాండెంట్ అయిన మీకు అనేక పర్యాయములు పిటీషన్ సమన్లు పంపినా తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నందున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చినారు. కావున తేదీ: 16-12-2024న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా లేదా వకీలు ద్వారా పై కోర్టులో హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలెను. లేని యెడల పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా: 16-12-2024 ఇట్లు
దొడ్డా సత్యనారాయణరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం
సెల్: **9133007089.**

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం:133/2016

రావుల వెంకటసుబ్బమ్మ .... వాది
వర్సెస్
1) గుంటూరు వీరబ్రహ్మం మరియు ఇతరులు ..... ప్రతివాదులు

టు,
డి7,గుంటూరు ఉమామహేశ్వరి,
తండ్రి: లేట్ గుంటూరు పిచ్చయ్య,
వయసు: 36 సం॥, హిందూ,
నివాసం: డోర్ నెం: 3-368, ఆకులవారివీధి,
మార్కాపురం టౌన్ మరియు మండలం,ప్రకాశంజిల్లా.

పై నెంబరు దావాలో 7వ ప్రతివాది అయిన నీకు కోర్టు వారు దావా ఆర్డర్ చేయగా, దావా సమన్లు ముట్టని కారణంగా, కోర్టు వారు పేపరు ప్రకటనకు ఆర్డర్ వేసినారు. కావున తేదీ: 20-12-2024 ఉదయం 10:30 గంటలకు నీవు స్వయంగా కానీ, మీ వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 20-12-2024 **ఇ.శారద,**
మార్కాపురం అడ్వకేట్, మార్కాపురం.

జిల్లా సమగ్రాభివృద్ధి జరిగేనా.?

(మొదటిపేజీ తరువాయి)

రామాపురం, చినగంజాం వరకు తీరంలో పర్యాటక రంగం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంది. జిల్లాలో ప్రకృతి సిద్ధమైన మడ అడవులు ఉన్నాయి. తీరంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో రిసార్ట్సుల ఏర్పాటు ద్వారా మరింతగా ఆదాయం సమకూరుతుంది. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాల్సి ఉంది. జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు ఉన్న అవకాశాలను వినియోగంలోకి తేవాలి. చీరాల ఈపూరుపాలెం వద్ద ఉన్న ఆటోనగర్ స్థలంలో మౌలిక వసతులు కల్పించి, చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు కృషి జరగాలి.

మెడికల్ కళాశాలను పూర్తి చేయాలి

జిల్లా కేంద్రంలో రూ.550 కోట్లతో మెడికల్ కళాశాల, 300 పడకలతో బోధనాసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు పునాదుల్లోనే ఆగిపోయాయి. నిధులు విడుదల కాక మెడికల్ కళాశాల పనులు నిలిచిపోయాయి. నూతనంగా ప్రభుత్వం వచ్చాక గుత్తేదారు ఇక్కడి నుంచి సర్దేశారు. ఈ పనులు ప్రారంభించి పూర్తి చేసి మెడికల్ కళాశాల, అనుబంధంగా అన్ని వసతులతో జిల్లా వైద్యశాలను ప్రజలకు అందుబాటులోకి తేవాలి. జిల్లాలోని నిజాంపట్నం వద్ద రూ.451 కోట్ల అంచనాలతో నిర్మాణం చేపట్టిన ఫిషింగ్ హార్బర్ పనులు సగంలోనే ఆగిపోయాయి. చీరాల వాడరేవు సముద్ర తీరంలో మరో రూ.450 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. కానీ నేటికీ పనులు ప్రారంభం కాలేదు. జిల్లాలోని నిజాంపట్నం దిండి వద్ద సమీకృత ఆక్వాపార్కు నిర్మాణానికి రూ.187 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఇందుకు కావలసిన 192 ఎకరాల స్థల సేకరణ జరిగింది. పనులు ప్రారంభించాల్సి ఉంది. రెండు హార్బర్లు, ఆక్వా పార్కు నిర్మాణాలు పూర్తి చేయడం ద్వారా ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

చీరాలలో చేనేత పార్కు నిర్మాణం చేపట్టాలి

గత ఎన్నికల్లో హామి మేరకు చీరాలలో చేనేత పార్కు నిర్మాణం చేపట్టి చేనేత వత్తిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి. తద్వారా చేనేత రంగంలో పనులు కల్పించాలి. చేనేత క్లస్టర్లను నేతన్నలకు అందుబాటులోకి తేవాలి. ఈ ప్రాంతంలో నిల్వ ఉండి పోయిన చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఆప్కో ద్వారా కొనుగోళ్లు జరపాలి. ప్రతి సంవత్సరం తుపానులు, భారీవర్షాల కారణంగా పంటలు మునిగి రైతులు కోట్ల రూపాయల మేరకు నష్టపోతున్నారు. పంట కాలువలు, మురుగుకాలువల్లో విపరీతంగా తూడు కాడ, జమ్ము పెరిగిపోయింది. గడిచిన కాలమంతా కాలువల్లో పూడికలను తీయలేదు. కూటమి ప్రభుత్వ హయాంలో అయినా జిల్లాలో పంటకాలువలు, మురుగు కాలువల మరమ్మతుల పనులు చేపట్టి పూర్తి చేయాల్సి ఉంది. జిల్లాలో గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ల భవనాలు వివిధ దశల్లో నిలిచిపోయాయి. వీటిని పూర్తి చేసి వినియోగంలోకి తేవాలి. జిల్లాలో జలజీవన్ మిషన్ పథకం కింద గ్రామాల్లో మంచినీటి కుళాయిల ఏర్పాటు పనులు నిధుల లేమిలో నిలిచిపోయాయి. జిల్లాకు 50,415 పక్కాగృహాలు మంజూరు కాగా 16,362 గృహాలు మాత్రమే పూర్తయ్యాయి. పేద, బలహీనవర్గాల వారి సొంత ఇంటి కల సాకారం కోసం తగిన నిధులు మంజూరు జరగాల్సి ఉంది.

పాఠశాలల సందర్శన

ప్రజాశక్తి- అద్దంకి

మాట్లాడుతున్న డాక్టర్ అనీల్

నీటిలో ఫ్లోరైడ్ పరిమితి 0.7 నుంచి 1.8 పిపిఎంకు మించి ఉంటే దంతాలకు ఫ్లోరోసిస్ వ్యాధి సోకుతుందని ప్రకాశం జిల్లా ఫ్లోరోసిస్ నియంత్రణ వ్యాధి నోడల్ అధికారి డాక్టర్ అనీల్ కుమార్ తెలిపారు. మండలంలోని ధర్మవరం, గోపాలపురం గ్రామాల్లోని మండల ప్రాథమిక పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని తాగు నీటి లోని ఫ్లోరోసిస్ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనీల్ కుమార్ మాట్లాడుతూ తాగునీటిలో ఫ్లోరైడ్ 0.7 నుంచి 1.8 పిపిఎంకు మించి ఎక్కువ ఉంటే దంతాలు మొదట పసుపు,గోధుమ రంగులోకి మారతాయని తెలిపారు. అనంతరం నలుపుగా మారతాయని పేర్కొన్నారు. ఎముకల ఫ్లోరోసిస్ వ్యాధి వల్ల పిల్లలు, వయోజనుల్లో కాళ్ళు,చేతులు పడిపోవడం, వెన్నెముక కట్టెల్లా బిగుసుకు పోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగేశ్వర రావు,హెల్త్ సూపర్ వైజర్లు, ఎఎన్ఎంలు, ఎంఎల్హెచ్ పి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నేల సంరక్షణతో అధిక దిగుబడి : డిపిఎం

ప్రజాశక్తి - చీరాల

మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

నేల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని, తద్వారా అధిక దిగుబడిపొందవచ్చునని ఏపి సిఎన్ఎఫ్ డిపిఎం వి.వాణిశ్రీ తెలిపారు. మండల పరిధిలోని గవినివారిపాలెంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, రైతులు, పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవ హారం చేపట్టారు. ఈ సందర్భంగా వాణిశ్రీ మాట్లాడుతూ ప్రజలందరికీ నేలల సంరక్షణపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం డిసెంబర్ 5న నేల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థిరమైన నేలల నిర్వహణ ద్వారా 58 శాతం వరకు ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తి చేయవచ్చునని తెలిపారు. మొక్కల పెరుగుదలకు మరియు అవసరమైన పోషకాలు, సూక్ష్మజీవులకు ముఖ్యమైన పై మట్టిని తొలగించినప్పుడ నేల కోతకు గురవుతుందన్నారు. మట్టి కొట్టుకుపోకుండా కాపాడే దశ మట్టి సంరక్షణ అని తెలిపారు. మట్టిని కాపాడ ుకోవడానికి వివిధ మార్గాలు ఉన్నట్లు తెలిపారు. కాంటూర్ దున్నటం, టెర్రస్ వ్యవసాయం,విండ్ బ్రేక్స్,పంట భ్రమణం, అగ్రోస్ట్రో లాజికల్ మెజర్స్, సాగు చేయని వ్యవసాయం, పచ్చిరొట్ట ఎరువులు, ప్రకృతి వ్యవసాయం, లవణీయత నిర్వహణ, వానపాములు తదితర పద్ధతుల ద్వారా నేల కోత తగ్గించి భూసారాన్ని పెంచవచ్చునని తెలిపారు. సారవంతమైన నేలల్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గవినివారిపాలెం గ్రామ టిడిపి అధ్యక్షుడు నక్కల వెంకటేశ్వర్లు, ఎఒ సుమతి, వ్యవసాయ శాఖ సిబ్బంది,సేంద్రీయ వ్యవసాయ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

మెగా పేరెంట్స్ డేను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-మేదరమెట్ల

పున్నయ్య, ఎంఇఒ

ప్రతి గ్రామంలో, ప్రతి పాఠశాలలో శనివారం నిర్వహిస్తున్న తల్లిదండ్రులతో వారి పిల్లల గురించి ఉపాధ్యాయులు మాట్లాడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఇఒ పున్నయ్య తెలిపారు. ప్రతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో వారి పిల్లల యొక్క చదువు, తెలివితేటలను గురించి ఉపాధ్యాయులతో చర్చించే అవకాశం తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ యొక్క పిల్లల పరిస్థితి గురించి తెలుసుకోవాలని ఎంఇఒ సూచించారు. ఉపాధ్యాయులు ఓపికతో పిల్లల చదువు గురించి వారి తల్లిదండ్రులతో చర్చించాలన్నారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-బాపట్ల


పుస్తకాలు అందజేస్తున్న దాత

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని బాపట్ల రోటరీ క్లబ్ ఆఫ్ మాజీ అధ్యక్షుడు, తెలుగు దేశం నాయకుడు జిట్టా శ్రీనివాస రావు అన్నారు. శ్రీనివాసరావు పుట్టిన రోజును పురస్కరించు కొని పట్టణంలో ఉప్పరపాలెం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, ప్యాడ్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కోళ్ళపూడి ఉపేంద్ర గుప్త, కార్యదర్శి వేజండ్ల శ్రీనివాసరావు, సభ్యులు బుర్లె రామ సుబ్బారావు, ఇ.హరిబాబు, కష్ణారావు, శంకర్ శెట్టి రమేష్ బాబు, రావూరి వీర రాఘవయ్య, జాగర్లమూడి లక్ష్మి, పువ్వాడ సత్యనారాయణ, ఎన్జిఒ కార్యదర్శి పానకాల రాయుడు, ప్రధానో పాధ్యాయులు సాంబశివ రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

పాఠశాలల్లో డిప్యూటీ డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలను డిప్యూటీ డిఇఒ చంద్రమౌలేశ్వర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత కె.ఉప్పలపాడు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం కొండపిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను పరిశీలించారు. అనంతరం శనివారం జరగనున్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్కు సంబంధించి ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు సురేఖ, రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - చీరాల

అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.నాగేశ్వరరావు తెలిపారు. పాత చీరాలకు చెందిన పుట్ట సంజీవరెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 9 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా మద్యం అమ్మినా, తరలించినా వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

ఫ్యాన్కు ఉరి వేసుకొని ఓ యువకుడు మృతి చెందిన ఘటన యర్రగొండపాలెం లోని చెంచుపాముల కాలనీలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. యర్రగొండ పాలెం పట్టణంలోని చెంచు పాముల కాలనీకి చెందిన ఒరుగంటి రాజేష్ అలియాస్ రాజా (28) అనే యువకుడు మద్యానికి బానిసయ్యాడు. నిత్యం మద్యం తాగుతూ ఇంట్లో వారి గురించి పట్టించుకోడు. కుటుంబ పోషణ భారమైంది. గత్యంతరం లేక రాజేష్ భార్య పుట్టింటికి వెళ్లింది. ఒక్కడే ఉంటూ నిత్యం మద్యం తాగుతున్నాడు. రాజేష్ గతంలో యర్రగొండపాలెంలో జరిగిన ఓ హత్య కేసులో నిందితుడు. బెయిల్పై బయటకు వచ్చి ఇంటి వద్దనే ఉంటూ మద్యం తాగు తున్నాడు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపాని గురై ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. ఎస్ఐ చౌడయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించారు. చుట్టు పక్కల వారిని విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 564/2024 in O.S. No. 3/2019

గర్నెపూడి కృపా సుధాకర్ ... వాది

Vs

షేక్ అబ్దుల్ రహీమ్ @ రాంబాబు మరియు వగైరాలు ... ప్రతివాదులు

To:

R4 షేక్ రిహాన గౌసియా, D/o. అబ్దుల్ రహీమ్ @ రాంబాబు, R/o. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, పొదిలి రోడ్డు, దర్శి టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

మీకు పై కోర్టు వారు, ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు జారీ నిమిత్తము శ్రీ కోర్టువారు తేది.18-12-2024 న ఉదయం గం॥10.30 నిమిషములకు పై కోర్టులో స్వయంగా గానీ లేక ఏజెంటు ద్వారా గానీ హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలసినది లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 18-12-2024

ఇట్లు

శ్రీ జి.టి. శివశర్మ, వాది తరుపు అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.

స్థలం: దరిశి

తేది: 06-12-2024

IN THE COURT OF HON'BLE V ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT :: L.B.NAGAR

M.V.O.P. No.434 of 2020

Between:

Guddepogu Venkataiah and another

...Petitioners/Petitioners

AND

Bandi Rajya Lakshmi and another

... Respondents/Respondents

To,

R1. Bandi Rajya Lakshmi W/o Ganta Ravi Kumar Reddy, Aged 37 years, Occ: Housewife R/o. H.No. 6-92, Kondepallil, Chintakunta, Markapur Mandal, Prakasham District

R2. Venna Indara Reddy s/o Not Known to the petitioners, Age about 40 years, Occ: Driver, R/o Gothipadiya village, Markapur Mandal, Prakasham District, AP

Please take notice that the above Suit is filed for MVOP. The suit is posted to 20-12-2024 for appearance if any person or persons having any objection/ claims kindly appear either in person or through an advocate in the above Court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided on merits.

Therefore your hereby directed to appear before this Hon'ble court either in person or through your advocate/counsel; else the matter will be decided in your absence.

\\ BY ORDER OF THE COURT

B. CHANDRA SHEKHAR

Advocates

Vijayapuri Colony, Vanasthalilpuram

Hyderabad Cell: 9885693255

క్రీడా దుస్తులు అందజేస్తున్న రామకృష్ణ

క్రీడా దుస్తులు అందజేత

ప్రజాశక్తి - నిజాంపట్నం

ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల పాల్గొనే 11 మంది క్రీడాకారిణుల శిక్షణా శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకష్ణ తన సొంత నిధులతో రూ.15 వేలు విలువైన క్రీడా దుస్తులను శుక్రవారం అందజేశారు. నిజాంపట్నం జడ్‌పిహైస్కూల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారిణులకు బొమ్మిడి రామకష్ణ దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు.ప్రతి ఒక్కరిలో పట్టుదల, కషి ఉంటే దేనినైనా సాధించవచ్చన్నారు.క్రీడల ద్వారా క్రీడాకారుడికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలతో పాటు విద్య, ఉద్యోగాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. నిజాంపట్నం హైస్కూల్‌లో ప్రహరీ, వాకింగ్ ట్రాక్ డెవలప్, విద్యార్థులకు ప్లే గ్రౌండ్‌కు కావాల్సిన సదుపాయాలు ఏర్పాట్ల గురించి మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ దష్టికి తీసుకువెళ్లి గ్రాంట్లు మంజూరు చేయించి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీమన్నారాయణ, టిడిపి మైనార్టీ నాయకులు ఖాదర్ బాబు, నరసింహమూర్తి, ఇమ్రాన్ ఖాన్, జిలాని, షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు.

నేడు చందలూరులో మంత్రి పర్యటన

ప్రజాశక్తి - పంగులూరు

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని చందలూరు గ్రామంలో శనివారం పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు గ్రామంలో నూతనంగా నిర్మితమైన గ్రామపంచాయతీ కార్యాలయం, రైతు సేవ కేంద్రం ,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ,నూతన భవనాలు ,పలు సిమెంటు రోడ్ల ను మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం తొమ్మిదిన్నర గంటలకు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్, టీచర్స్ సంయుక్త సమావేశంలో పాల్గొంటారని మంత్రి క్యాంపు కార్యాలయ ప్రతినిధి తెలిపారు. మంత్రి గొట్టిపాటి పాల్గొనే కార్యక్రమాల ఏర్పాట్లను ఎంపిడిఒ స్వరూప రాణి , పిఆర్ ఎఇ హనుమంతరావు, ఇఒఆర్‌డి సుమంత్, ప్రధానోపాధ్యాయుడు స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు.

టార్పాలిన్ పట్టలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య

టార్పాలిన్ పట్టలు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

అణగారిన వర్గాల అభివద్ధికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను ఎనలేనివి ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సంచార జాతుల వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాల అభివద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి ఏసురత్నం, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ఏరియా కోఆర్డినేటర్ వి.భగవాన్ దాస్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే..

రెవెన్యూ సదస్సులు : కలెక్టర్

ప్రజాశక్తి - చీరాల

భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. మండల పరిధిలోని గవినివారిపాలెంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి గ్రామ రెవెన్యూ సదస్సును శుక్రవారంప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు గ్రామ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోట్లు కన్నా ఎంతో విలువైనవి భూమి రికార్డులు అని తెలిపారు. అలాంటి రికార్డులలో ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని సులువుగా పరిష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ పేర్ల నమోదు,భూ సర్వేలు, ఇతర భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సు దష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు, తహశీల్దారు గోపికష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి

రేపల్లె : భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని మోర్లవారి పాలెంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి యార్లగడ్డ లక్ష్మీ సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజలకు సత్వర న్యాయం అందించే దిశగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్ , రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేమూరు : మండల పరిధిలోని కుచ్చెళ్ళపాడు, వెల్లబాడు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు సుశీల రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు, సర్వేయర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు.

కారంచేడు : మండల పరిధిలోని ఆదిపూడి గ్రామపంచాయతీలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై మొత్తం 13 అర్జీలు వచ్చినట్లుగా తహశీల్దారు అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సిహెచ్. శ్యాంసన్, పంచాయతీ కార్యదర్శి కష్ణ, గ్రామ రెవెన్యూ అధికారి మత్తయ్య, టిడిపి నాయకులు మల్లేశ్వరరావు ,చంద్ర , రియాజ్ , రైతులు పాల్గొన్నారు.

నగరం : భూ సమస్యల పరిష్కారానికే గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహశీల్దారు సత్యనారాయణ తెలిపారు. మండల పరిధిలోని కొలగానివారిపాలెం, ధూళిపూడి గ్రామాల్లోశుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ధూళిపూడి గ్రామంలో 3 అర్జీలు, కొలగానివారిపాలెం గ్రామంలో 5 అర్జీలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహశీల్దారు సత్యనారాయణ తెలిపారు. భూసమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలను పారదర్శకంగా పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంవికె. ప్రసాద్, రామకష్ణ, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరు : మండలపరిధిలోని అనంతవరం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వేములపల్లి వెంకటరామయ్య, బొనిగల సుబ్బారావు మాట్లాడుతూ గ్రామ కంఠకాలు మరియు చుక్కల భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. గ్రామంలో మాల, మాదిగలకు కలిపి 90 సంవత్సరాల క్రితం శ్మశాన వాటికకు స్థలం కేటాయించినట్లు తెలిపారు. ఇప్పుడు అది బాగా ఇరుకుగా ఉండటం వల్ల ఒక సమాధిపై మరొక సమాధి ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అధికారులకు వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ప్రతి దళిత వాడకు శ్మశాన వాటిక కోసం రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

యద్దనపూడి : మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో శుక్రవారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు రవికుమార్ మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలు ఉంటే గ్రామ సభలో అర్జీ అందజేసి పరిష్కరించుకోవాలన్నారు. గ్రామ సభలో మొత్తం 13 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటీ మస్తాన్‌రావు, ఆర్ఐ విష్ణు, సీనియర్ అసిస్టెంట్ భాస్కరరావు, విఆర్ఒ శేషుబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు పద్మావతి తెలిపారు. మండల పరిధిలోని ఆరేపల్లి, తూర్పు పాలెం గ్రామాలలో శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై ఆరేపల్లిలో ఐదు, తూర్పుపాలెంలో 8 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తామని తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మౌనిక, అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

అద్దంకి : మండల పరిధిలోని మణికేశ్వరం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూసమస్యలపై రైతుల నుంచి తహశీల్దారు శ్రీచరణ్ అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి భీమయ్య, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు కరిముల్లా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిలో అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

చెరుకుపల్లిలో మాట్లాడుతున్న తహశీల్దారు



రేపల్లెలో అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దారు

అంగన్‌వాడీలు మెరుగైన సేవలందించాలి

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

బాలింతలు, గర్భిణులు,చిన్నారులకు అంగన్‌వాడీలు మెరుగైన సేవలు అందిం చాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఏలూరి క్యాంప్ కార్యాలయంలో 15 మంది ఆయాలకు , ఓ కార్యకర్తకు నియామక పత్రాలు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులకు మెరుగైన విద్య, ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. పౌష్టికాహారంతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. గ్రామాలలో మంచి వాతావరణం నెలకొల్పేలా అంగన్‌వాడీలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు విస్తత సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు.

నియామకపు పత్రాలు అందజేత

అంగన్‌వాడీ ఆయాలుగా వలేరు కోటేశ్వరమ్మ కేశవరప్పాడు గ్రామం, మద్దు తులసి సూదివారిపాలెం, కేతమాల సునీల గొల్లపాలెం గ్రామం, మండల వరలక్ష్మి చింతలపాలెం గ్రామం, నూతలపాటి నాగమణి ఇంకొల్లు-1,చుండూరి కీర్తి ఇంకొల్లు-2, అనురాధ కడవకుదురు, నాగాంజలి పర్చూరు, జ్యోతి వీరన్నపాలెం, రేణుక దేవరపల్లి, వినుకొండ శ్రీలక్ష్మి చిలుకూరి వారిపాలెం, నజియా మార్టూరు గడ్డంవారి బజార్, పుష్పలత మార్టూరు అంబేద్కర్ నగర్-2, పూర్ణ మారుతి నాగరాజు పల్లి బొమ్మలసెంటర్, అమల ద్రోణదుల-2 నియామకపత్రాలు అందుకున్నారు. చిననందిపాడు అంగన్‌వాడీ కార్యకర్తగా కోత శిరీషా నియామక పత్రం అందుకుంది.



నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల

భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం నియోజకవర్గవ్యాప్తంగా ప్రభుత్వ లేదా ప్రయివేటు వ్యక్తులకు చెందిన భూములను ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వం తలపెట్టిన రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మార్కాపురం మండలంలోని పెద్దనాగులవరం గ్రామంలో శుక్రవారం జరిగిన సదస్సులో ఎమ్మెల్యే కందుల మఖ్యఅతిథిగా మాట్లాడారు. అన్యాక్రాంతమైన భూముల వివరాలు అధికారులకు నిర్భయంగా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. అలాంటి ఫిర్యాదులపై తాను స్వయంగా పర్యవేక్షిస్తానని చెప్పారు. కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్, మార్కాపురం మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, మండల సర్వేయర్ సంజీవయ్య, దేవాదాయ శాఖ అధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నల్లగుంట్లలో 11 అర్జీలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని నల్లగుంట్లలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 11 మంది భూ సమస్యలపై అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ శాంతి, డిటి సాలమ్మ, ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన రక్తనిల్వ కేంద్రాన్ని ఆమె శాసన సభ్యులు బిఎన్.విజయ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్త నిల్వ కేంద్రంలో ఏర్పాటుచేసిన భారీ రెఫ్రిజిరేటర్లు, ఇంక్‌బెటర్, ఆటో క్లేవ్ పరికరాలు పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులను కలిసి మాట్లాడారు. అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిసిహెచ్ఎస్

వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

డాక్టర్ సూరిబాబు, ఏపీ ఎంఎస్ఐ డి సి ఈ విజయభాస్కర్, ఆసుపత్రి పర్యవేక్షకులు వేణుగోపాల్‌రెడ్డి, వైద్య బందం పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌గా చెరువు కట్ట మార్గం: కందుల

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం చెరువు కట్ట మార్గాన్ని ట్యాంక్‌బండ్ తరహాలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక చెరువు కట్ట మార్గంలో ప్రమాదాలు నివారించేందుకు తాత్కాలికంగా మరమ్మతు పనులను ఎమ్మెల్యే కందుల ప్రారంభించారు. రహదారికి ఇరువైపులా దట్టంగా పెరిగిన కంపచెట్లను ఈ సందర్భంగా తొలగించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్, టిడిపి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ, టిడిపి నాయకులు

మరమ్మతు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే 'కందుల'

మాలపాటి వెంకటరెడ్డి, పి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పని చేసేది తక్కువ..

జీతం మాత్రం రూ. 2.5 లక్షలు.!

- గతంలోనూ ఈ విద్యుత్ అధికారిపై ఆరోపణలు
- చెత్తకుప్పల్లో మీటర్లు తగలేసిన ఘటన కూడా ఇతని హయాంలో జరిగిందే..
- ఉన్నతాధికారుల చర్యలు శూన్యం.!

ప్రజాశక్తి-మార్కాపురం

విద్యుత్ శాఖలో అతనో జూనియర్ అకౌంట్ అధికారి. తాను చేయాల్సిన పని చేసేది చాలా తక్కువ. జీతం మాత్రం నెలనెలా రూ.2.50 లక్షలకు పైగా తీసుకుంటాడు. తాను చేయాల్సిన పని భారాన్ని కూడా ఇతర సిబ్బందిపై నెడతాడు. ఈ విషయం ఆ శాఖలో ఉన్నతాధికారి దగ్గర నుంచి క్షేత్ర స్థాయిలో సిబ్బంది వరకు తెలిసినా తీసుకున్న చర్యలేమైనా ఉన్నాయంటే శూన్యమనే చెప్పాలి.!

ప్రస్తుతం మార్కాపురంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో ఈ అధికారి పని చేస్తున్నారు. ఇక్కడకు రాకముందు యర్రగొండపాలెంలో సబ్ ఇఆర్ఓ కార్యాలయంలో విధులు నిర్వహించారు. చెత్తకుప్పల్లో విద్యుత్ మీటర్లు తగలేసిన ఘటన కూడా ఇతని హయాంలో జరిగింది. మీటర్లు తగలేయడంలో పెద్ద అవినీతి దాగివుంది. చెత్తకుప్పలో విద్యుత్ మీటర్ల అక్రమంపై ఇటీవల 'ప్రజాశక్తి'లో కథనం కూడా ప్రచురితమైంది. గతంలో ఇదే అక్రమంపై ఎపిసిపిడిసిఎల్ (విద్యుత్ శాఖ) మార్కాపురం డివిజన్ అధికారి సారథ్యంలో జరిగిన విచారణలో తప్పు చేసింది ఒకరు కాగా... దానికి ఎలాంటి సంబంధం లేని వ్యక్తికి శిక్ష పడేలా నివేదిక పంపారు. ఏకపక్షంగా జరిగిన విచారణలో తప్పు చేయని ఓ సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేసి మమ అనిపించారు. కీలక అధికారిపై స్వామిభక్తిని చాటుతున్న తప్పు చేసిన జూనియర్ అకౌంట్ ఆఫీసర్‌ను(జెఎఓ) మాత్రం కాపాడుకున్నారు. అకారణంగా సస్పెండ్‌కు గురైన ఆ సీనియర్ అసిస్టెంట్ పైస్థాయిలో తప్పు చేయలేదని రుజువు చేసుకున్నారు. ఇక్కడ జరిగిన అక్రమాల ఫలితంగా తనను బలిపశువును చేశారని ఆవేదన వెలిబుచ్చారు. అక్రమాన్ని తెలుసుకున్న విద్యుత్ సంస్థ అక్రమ సస్పెన్షన్‌ను రద్దు చేసింది. సస్పెండ్ కాలానికి పూర్తి జీతం కూడా చెల్లించింది.

ఆ తప్పునకు బాధ్యులైన సదరు జెఎఓ మాత్రం మార్కాపురం విద్యుత్ డివిజన్ కార్యాలయంలో జెఎఓ క్యాష్‌గా బదిలీ చేసుకున్నారు. ఈ బదిలీలో డివిజన్‌లో కీలక అధికారి ముఖ్యపాత్ర పోషించడం గమనార్హం.

జిల్లా అంతటా విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో ఒక జెఎఓ పోస్ట్ మాత్రమే ఉంటుంది. ఒకరే అటు పరిపాలనా, ఇటు క్యాష్ సెక్షన్‌లను పర్యవేక్షిస్తుంటారు. మార్కాపురం డివిజన్‌లో మాత్రం ఇతర ప్రాంతాలకు భిన్నంగా కీలక అధికారి అనుకూల వ్యక్తి కావడంతో తప్పులు చేసినా... ఎలాంటి పనీ చేయకపోయినా పెద్దపీట వేశారు. ఊరకే కూర్చోబెట్టి నెలకు రూ.2.50 లక్షలకు పైగా జీతం ఇవ్వడం అంటే ఎవ్వరికైనా ఆశ్చర్యం కలగక మానదు.!

మార్కాపురం డివిజన్‌లో రెండు ఇఆర్ఓ కార్యాలయాలు, (మార్కాపురం, కంభం) రెండు సబ్ ఇఆర్ఓ కార్యాలయాలు గిద్దలూరు, యర్రగొండపాలెంలో ఉన్నాయి. ప్రతి ఇఆర్ఓ కార్యాలయంలో ఒక ఎఎఓ అవసరం. కాగా మార్కాపురంలోని ఎఎఓలు జీతాలు ఇక్కడ తీసుకుంటూ విజయవాడలో డిప్యూటేషన్‌పై ఉండటం గమనార్హం. ఇఆర్ఓ కార్యాలయంలో పనిచేస్తున్న జెఎఓల మీద ఇన్‌ఛార్జీల నెపంతో పనిభారం మోపారు. ఇఆర్ఓ కార్యాలయంలోని మార్కాపురం జెఎఓకు యర్రగొండపాలెం, గిద్దలూరు జెఎఓకు కంభం ఇన్‌చార్జిలుగా నియమించి కాలం గడుపుతున్నారు. మార్కాపురం డివిజన్ కీలక అధికారి యర్రగొండపాలెం సబ్ ఇఆర్ఓ కార్యాలయానికి అప్పట్లో అక్రమంగా సస్పెన్షన్‌కు గురైన సీనియర్ అసిస్టెంట్‌ను ఇన్‌చార్జిగా నియమించడం గమనార్హం. ఇది చాలదన్నట్లుగా ముఖ్య అధికారికి తొత్తుగా వ్యవహరిస్తున్న జెఎఓ క్యాష్ డివిజన్ కార్యాలయంలో ఎటువంటి విధులూ నిర్వహించడం లేదు. కార్యాలయ పనివేళల్లో ఉదయం 11 గంటలకు ఆఫీసుకు రావడం కింది స్థాయి సిబ్బందిపై విరుచుకుపడటం పరిపాటిగా మారింది. ఓ అరగంట తరువాత టీ మెనూతో బయటకు వెళ్లడం అతని దినచర్యగా ఉంది. ఈ కారణంగా అసలే సిబ్బంది కొరతతో వెనుకబడిన యర్రగొండపాలెం ప్రాంతంలో వినియోగదారులకు అసౌకర్యంగా ఉంది. సకాలంలో పనులు జరగకపోగా విద్యుత్ మీటర్లను చెత్తకుప్పలో వేస్తూ రూ.కోట్ల మేర విద్యుత్ శాఖకు నష్టం వాటిల్లుతోంది.

జెఎఓ క్యాష్... విధుల్లో ఎటువంటి పర్యవేక్షణ చేయకుండా సంస్థకు దాదాపు రూ. కోటీ యాభై లక్షల మేర జిఎస్‌టి బకాయిలు పడ్డాయంటే అక్కడ పనితీరు ఎలాగుందో అర్థం చేసుకోవచ్చు. కాంట్రాక్టర్లతోనూ కూటమి కట్టి... వారి నుంచి వచ్చే మామూళ్లకు అలవాటు పడి ఎటువంటి చర్యలు తీసుకోకుండా విద్యుత్ శాఖకు అనేక నష్టాల్లో ముంచుతున్నారు. పని ఎగ్గొట్టే బాపతుకు... డివిజన్ స్థాయిలో కీలక అధికారి అండదండలు ఉన్నాయి. వారిరువురి అక్రమ సంపాదన లీలలు ఈ ప్రాంత ప్రజాప్రతినిధులకు సైతం ఎరుకే. ప్రజాప్రతినిధులు కూడా విధులు సక్రమంగా నిర్వహించని వారెవరైనా ఈ ప్రాంతంలో వద్దని హెచ్చరించారు. మరో ప్రాంతానికి బదిలీ చేయాలని ఆదేశించారు. అప్పటి ఎస్ఇ ఇలాంటి బదిలీపై కినుకు వహించారు. జిల్లా స్థాయి అధికారి కినుకు వహించడంలో మార్కాపురం డివిజన్ కీలక అధికారి కారణం అని విద్యుత్ ఉద్యోగులు గుసగుసలాడుకుంటున్నారు.! పనిచేయని వారెవరో... పనిచేసే వారెవరో... అక్రమ సంపాదన కూడబెడుతున్నదెవరో వంటి విషయాలపై ఉన్నత స్థాయిలో దర్యాప్తు చేపడితే అవినీతి అనకొండలు బయటపడే అవకాశం ఉందని మార్కాపురం విద్యుత్ శాఖ కార్యాలయంలో చర్చ జరుగుతోంది.!

అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్ వాసు

అర్జీల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రెవెన్యూ సదస్సులో వచ్చే అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ ఎన్.వాసు, ఒంగోలు స్పెషల్ ఆఫీసర్, కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని గుండాయపాలెంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన 8 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో డిటి శ్రీనివాస్, సర్వేయర్ విష్ణువర్ధన్, విఆర్ఒ మారుతీసురేష్, విలేజ్ సర్వేయర్ సుబ్బారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దార్ బాలకిశోర్

రెవెన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రెవెన్యూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శుక్రవారం మురారిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగింది. సదస్సులో ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ మురారిపల్లి పరిధిలో ఉన్న భూ సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేయాలన్నారు. వాటిని పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఏ బాలకిశోర్, ప్రత్యేక అధికారి కెవి సత్యనారాయణ, డిటి నలగాటి మల్లికార్జున నాయుడు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎయిడ్స్ పట్ల అందరూ అవగాహన పెంచుకోవాలని యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ దేవర యదిద్యా అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ డే వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రభుత్వ ఏరియా వైద్యశాల నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు పారా మెడికల్ కాలేజీ విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మానవహారం చేశారు. కార్యక్రమంలో ఐసిటీసీ కౌన్సిలర్ శ్రీనివాసరావు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న దృశ్యం

ఆక్రమణదారులపై కేసులు నమోదు చేస్తాం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు రోడ్డు మార్జిన్‌కు అవతల వైపే ఉండి వ్యాపారాలు చేసుకోవాలే తప్ప రోడ్డును ఆక్రమించి తోపుడు బండ్లను రోడ్డుపై పెట్టి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని యర్రగొండపాలెం సిఐ సిహెచ్.ప్రభాకరరావు హెచ్చరించారు. అంతేకాకుండా కేసులు నమోదు చేస్తామన్నారు. శుక్రవారం ఆయన ఎస్సై పి చౌడయ్యతో కలిసి తోపుడు బండ్ల యజమానులకు, చిరు వ్యాపారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పనుల్లో ఫలితం శూన్యం

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగింపు

- రైతుల సుధీర్ఘ పోరాటం
- గుంటూరు ఛానల్ పొడిగింపుతో 49 గ్రామాల రైతులకు మేలు
- పర్చూరు వరకు పొడిగించేందుకు జరగని భూసేకరణ
- భూసేకరణకు రూ.113కోట్ల నిధులు విడుదల చేయాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఆశలు పెట్టుకున్న జిల్లా రైతాంగం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాలలో నాగార్జున సాగర్ ఆయుకట్టు, కొమ్మమూరు కాలువ ఆయుకట్టు పరిధిలో చేరని రైతులు సుదీర్ఘకాలంగా తమ ప్రాంతాల భూములకు సాగునీరు తమ గ్రామాలకు తాగునీటి కోసం గుంటూరు ఛానల్ పొడిగింపు కోరుతూ పోరాటం చేస్తూ వస్తున్నారు. పర్చూరు, పెదనందిపాడు, చిలకలూరిపేట, పత్తిపాడు ప్రాంత రైతాంగం తమ భూములకు సాగు నీటి కోసం గత 85ఏళ్లుగా నల్లమడ రైతు సంఘం, ప్రజా సంఘాల నేతృత్వంలో కాంగ్రెస్, టిడిపి, వైసిపి ప్రభుత్వాల పై పోరాడుతు వచ్చారు. ప్రతి ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రచారానికి వచ్చిన పార్టీల అధినేతలు వైఎస్ రాజశేఖం రెడ్డి, చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్మోహనరెడ్డి రైతులకు గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగిస్తామని హామిలు ఇస్తూ వచ్చారు. కాని ఈ హామీలు నేటికి నెరవేరలేదు. కృష్ణానదికి దగ్గరగా ఉన్న ఈ ప్రాంతం గత పాలకుల నిర్లక్ష్యానికి గురైంది. కృష్ణా జలాలు అందుబాటు లోకి రాక భూగర్బ జలాలు అడుగంటి, సాగు, తాగునీటి సమస్య పరిష్కారం కోసం గుంటూరు ఛానల్ పొడిగింపు కోరుతూ వచ్చారు. తాడేపల్లి మండలం పొలకంపాడు వద్ద కృష్ణా కాలువ నుంచి గుంటూరు జిల్లాలోని యామర్రు వరకు గుంటూరు ఛానల్‌ను నిర్మించారు. యామర్రు నుంచి పర్చూరు మండలం గారపాడు వరకు ఛానల్‌ను పొడిగించాలని రైతులు కోరుతూ వచ్చారు. రైతుల డిమాండ్ మేరకు కదిలిన ప్రభుత్వం భూసేకరణ కోసం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు 686 ఎకరాల భూసేరణ జరపాలని, ఇందు కోసం రూ.113కోట్ల వరకు నిధులు అవసరమని అధికారులు అంచనా వేశారు. రైతుల పోరాటం ఫలితంగా రూ.330కోట్ల అంచనాలతో పనులు ప్రారంభించనున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. రూ.274 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. చానల్‌ను పర్చూరు వరకు పొడిగింపునకు 686 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందని నిర్ధారించి ఇందుకు రూ.113 కోట్లు అవసరం అవుతాయని ప్రాథమికంగా గుర్తించారు. భూ సేకరణ కోసం సదరు నిధులు విడుదల చేస్తే పనులు ముందుకు సాగుతాయి. గుంటూరు ఛానల్ ఏర్పాటు వలన 49 గ్రామాల పరిధిలో 48వేల ఎకరాలకు సాగు నీరు, ఆ గ్రామాలకు తాగునీరు లభిస్తుంది. ప్రదానంగా పర్చూరు మండలంలో 22 గ్రామాలకు సాగు, తాగునీరు లభిస్తాయి. గుంటూరు చానల్‌ను పొడిగించడం వలన సాగర్ ఆయుకట్టు, కొమ్మమూరు కాలువ పరిధిలో చేరని వేలాది మెట్ట భూములకు సాగు నీరు అందుతుంది. కాని నిధులు విడుదల కాకపోవడంతో కాలువ పొడిగింపు అనేది ప్రశ్నార్ధకంగా మారింది.

నల్లమడ వాగు ఆధునీకరణ పనులు చేపట్టాలి

దశాబ్దాలుగా నల్లమడ వాగు ఆధునీకరణ పనులు జరగని కారణంగా ఏటా తుపానులు, భారీవర్షాలు సంబవించిన సందర్బాల్లో వరదనీరు దిగువకు వెళ్ళే వీలులేక లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగిపోతున్నాయి. వరదలు సంబవించి రైతులు నష్టపోయిన సమయాల్లో పరామర్శకు వచ్చి నిధులు మంజూరు చేస్తామని హామిలు ఇవ్వడమే తప్ప ఆచరణలో రైతులు పంట నష్టపోకుండా నిధులు విడుదల చేస్తూ తీసుకున్న సమగ్ర చర్యలు లేవు. కొత్తగా కొలువు తీరిన దేశం ప్రభుత్వ హయాంలోనైనా రైతుల కష్టాలు గట్టెక్కేలా నిధులను మంజూరు చేయవలసి ఉంది. 2016లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు కాకుమాను పర్యటనలో నల్లమడ శాశ్వత వరద నివారణ కోసం, వాగు విస్తరణ కోసం భూమి సేకరణకు రూ.100 కోట్లు నిధులు విడుదల చేస్తామని హామి ఇచ్చారు. మొన్నటి ఎన్నికల్లో కూడా గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగింపుకు హామీ ఇచ్చారు. వరదల సమయంలో జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబు నల్లమడ వాగు ఆధునీకరణ పనులు చేపడతామన్నారు. ఎన్నికల్లో చేసిన హామిల అమలు కోసం నిధులను మంజూరు చేయాలని జిల్లా రైతాంగం కోరుతున్నారు.

చంద్రబాబుకు వినతిపత్రం ఇస్తున్న రైతు నేతలు (ఫైల్‌ఫోటో)

సిఎం పర్యటన నేపథ్యంలో స్వల్ప ట్రాఫిక్ మళ్లింపు

పోలీసులకు సహకరించాలన్న ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలో జరగనున్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కు వస్తున్న నేపథ్యంలో ట్రాఫిక్ క్రమబద్ధీకర చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ప్రయాణికులు సులభంగా గమ్యస్థానాలకు చేరే విధంగా స్వల్పంగా ట్రాఫిక్ మళ్లింపు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన జరుగుతున్న కొద్దిసేపు మాత్రమే తాత్కాలికంగా ట్రాఫిక్ మళ్లింపులు జరుగుతాయన్నారు. సామాన్య ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులకు గురికాకూడదనే ఉద్దేశంతో వాహనాలను దారి మళ్లించినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహకరించాలని కోరారు.

వాహనాల దారి మళ్లింపు వివరాలు

చీరాల నుంచి బాపట్ల మీదుగా పొన్నూరు, గుంటూరు వైపు వెళ్లే వాహనాలను, అంబేద్కర్ సర్కిల్, జమ్ముల పాలెం ఫ్లైఓవర్, ఉప్పరపాలెం ఇందిరాగాంధీ సర్కిల్, దర్గా మీదుగా దారి మళ్లించారు. బాపట్ల నుండి కర్లపాలెం, చెరుకుపల్లి, రేపల్లె వైపు వెళ్ళే వాహనాలను గడియారస్తంభం సెంటర్, రాష్ట్రీయ రహదారి 216 మీదుగా మళ్లించారు. గుంటూరు, పొన్నూరు వైపు నుండి బాపట్ల పట్టణంలోకి వచ్చే వాహనాలను గుంటూరు ఫ్లైఓవర్ కుడి వైపు నుండి కలెక్టర్ బంగ్లా, దర్గా, ఉప్పరపాలెం రైల్వే గేట్, ఉప్పరపాలెం ఇందిరాగాంధీ సర్కిల్, జమ్ములపాలెం ఫ్లైఓవర్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా మళ్లించారు. రేపల్లె, చెరుకుపల్లి, కర్లపాలెం వైపు నుండి బాపట్ల పట్టణంలోకి వచ్చే వాహనాలు రాష్ట్రీయ రహదారి 216 మీదుగా సూర్యలంక రోడ్డులోకి వచ్చి గడియార స్తంభం సెంటర్ మీదుగా వెళ్లాలని సూచించారు. ఉప్పరపాలెం రైల్వే గేట్, ఆర్ అండ్ బి బంగ్లా మీదుగా మున్సిపల్ ఉన్నత పాఠశాల వైపు వచ్చు వాహనాలు ఉప్పరపాలెం ఇందిరాగాంధీ సర్కిల్, జమ్ములపాలెం ఫ్లైఓవర్ మీదుగా వెళ్లవచ్చని తెలిపారు. ఆర్ అండ్ బి బంగ్లా మీదుగా ఉప్పరపాలెం వైపు వెళ్లే వాహనాలను పాత బస్టాండ్ సెంటర్, గడియార స్తంభం సెంటర్, జమ్ములపాలెం ఫ్లైఓవర్, రైల్వే ట్రాక్ ప్రక్క నుండి ఉప్పరపాలెం ఇందిరాగాంధీ సర్కిల్ మీదుగా వెళ్లాలని తెలిపారు.

సిబ్బందికి సూచనలిస్తున్న జిల్లా ఎస్పీ తుషార్ డూడి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుగా మార్చాలి

ప్రజాశక్తి-పొదిలి

పది నెలల క్రితం పొదిలిలో ఇతర కులాలచే వేధించబడిన మాగులూరి రవి అనే మాదిగ యువకుని బలవన్మరణం కేసులో చార్జీ షీట్ వేయాలని దళిత హక్కుల పరిక్షణ అధ్యకులు నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. మృతుడు మాగులూరి రవి భార్య సలోమీ బంధువులతో కలిసి పొదిలి ఎస్ఐ వేమనతో కలిసి మాట్లాడారు. గత ఫిబ్రవరి 7న స్థానిక టైలర్స్ కాలనీలో మాగులూరి రవి అనే మాదిగ యువకుడు బిసి కులానికి చెందిన ఒక మహిళతో అక్రమ సంబంధ వేధింపులకు మాధవి అనే మహిళ ఇంట్లో ఊరు వేసుకొని బలవన్మరణం చెందాడన్నారు. ఈ ఘటనలో తమకు న్యాయం చేయాలని ఒంగోలులో ఉన్న తనను ఆశ్రయించారన్నారు. ఈ కేసులో ఎస్సీ ఎస్టీ యాక్ట్ రాదని షెడ్యూల్లో ఉందని సిఐ చెప్పారు. ఏడు సంవత్సరముల కంటే ఎక్కువ శిక్ష పడే అవకాశం ఉన్న ఐపిసి కేసుల్లో 306, 307, 326 కేసుల్లో బాధితులు అయితే ముద్దాయిలు ఇతర కులానికి చెందినవారైతే ఎస్సీ ఎస్టి యాక్ట్ వేయాలని సిఐ వెంకటేశ్వర్లకు వివరించినట్లు తెలిపారు. సెప్టెంబర్ నెల 23న ఎస్పీ గ్రీవెన్స్‌లో రవి భార్య సలోమీ చేత ఫిర్యాదు చేయించామన్నారు. ఎట్టకేలకు నెలరోజుల క్రితం దర్శి డిఎస్‌పి లక్ష్మీనారాయణకు ఫిర్యాదు చేస్తే పొదిలి ఎస్ఐ పోస్టుమార్టం రిపోర్టు తప్పనిసరై తెప్పించారన్నారు. కానీ ఎస్సీ ఎస్టి యాక్ట్ వేయించలేదన్నారు. ఎస్సీ ఎస్టీ యాక్ట్ వేయడానికి లీగల్ ఒపీనియన్ అవసరం లేదని అన్నారు. ఎస్ఐని కలిసిన వారిలో మాగులూరి రవి బంధువులతో పాటు గిరిజన నాయకుడు గంటా సుబ్బారావు, మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి, దళిత నాయకుడు మాలపోలు శాంతకుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దళిత నాయకులు నీలం నాగేంద్రరావు



జగన్మోహన్‌రెడ్డిని కలిసిన మాజీ ఎంఎల్‌ఎ అన్నా రాంబాబు

జగన్‌ను కలిసిన రాంబాబు

ప్రజాశక్తి- కొనకనమిట్ల

మాజీ సీఎం జగన్‌ను తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైసిపి ఇన్‌చార్జి అన్నా వెంకటరాంబాబు, కొనకనమిట్ల మండలం గనివెనపాడు సర్పంచ్ పాలూరి లక్ష్మి వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. మార్కాపురం నియోజకవర్గ సమస్యలను, ప్రస్తుత పరిస్థితులను ఆయన దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. జగన్‌ను కలిసిన వారిలో ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ, వైసిపి మండల కన్వీనర్ మోర శంకర్‌రెడ్డి, ఏలూరి సంజీవరెడ్డి, ఎం వెంకటేశ్వర్లు, టంగుటూరి వెంకటరావు ఉన్నారు.

బైక్ మెకానిక్ వర్క్‌షాపు ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

బైక్ మెకానిక్ వర్క్ షాప్ ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపూడి

మండల కేంద్రమైన మర్రిపూడిలో బైక్ మెకానిక్ వర్క్ షాప్‌ను తెలుగుదేశం నాయకులు శుక్రవారం ప్రారంభించారు. గండి సామ్యూల్ నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్ బైక్ వర్క్ షాప్‌ను ఆయన గురువు యుద్ధం శ్రీను చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు, టిడిపి కన్వీనర్ చెరెడ్డి నర్సారెడ్డి, మాజీ జెడ్పిటిసి తుల్లూరి నరసింహారావు, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, మాజీ ఎంపీటీసీ దాసరి కొండయ్య, సారెడ్డి పుల్లారెడ్డి, చేరెడ్డి నరసారెడ్డి, కొనిగన మోహన్ రావు, బాల నరసయ్య, ఉప్పు రమణయ్య, మాలకొండ రెడ్డి, శాంతి, ఆంధ్ర పత్రిక ఎడిటర్ గురిజాల బాబురావు, విద్యుత్ సిబ్బంది గురిజాల జార్జి, సచివాలయం సర్వేయర్ గండి కిషోర్, గండి నోవాహు, ఒనుకూరి ఏసురత్నం, గురిజాల కాటయ్య పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎంపిపి వాకావెంకటరెడ్డి

తహశీల్దార్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి-బేస్తవారిపేట

పొదిలి తాసిల్దారుగా పనిచేస్తున్న బెస్తవారిపేట మండలంలోని ఒందుట్ల గ్రామానికి చెందిన ఎంవి కష్ణారెడ్డి మాతృమూర్తి మద్దుల వెంకట సుబ్బమ్మ(63) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా తెలుగు దేశం సీనియర్ నాయకులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, కొనకనమిట్ల వైసీపీ నాయకులు వేంపాటి పోలిరెడ్డి, పొదిలి ఇంచార్జి ఆర్ఐ కిలారి సుబ్బారావు, పొదిలి తాలూకా ప్రెస్ క్లబ్ కార్యదర్శి నర్రా వెంకటేశ్వరరెడ్డి, పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు నివాళులర్పించారు. తాసిల్దార్ కష్ణారెడ్డి ఆయన సోదరుడు వెంకటేశ్వరరెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలుకు భర్త శివారెడ్డి గతంలో మరణించారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఆక్రమణకు గురైన వాగును పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కనిగిరి

పట్టణంలో గురువారం కురిసిన భారీ వర్షం కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలను సిపిఎం పట్టణ కార్యదర్శి పిసికేశవరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతనమైన వాగులు, వంకలను ఇష్టం వచ్చినట్లు ఆక్రమణ చేయడం వలన వర్షపు నీరు నివాసాల్లోకి చేరిందని అన్నారు. శివనగర్ కాలనీలో 100 కుపైగా నివాసాలు ముంపుకు గురైనాయని అన్నారు. వర్షం కారణంగా ముంపుకు గురైన నివాసాల బాధితులకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఆక్రమణలు తొలగించి భవిష్యత్తులో ముంపుకు గురికాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఆక్రమణదారులపై చర్యలు చేపట్టకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరింరాఉ. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్‌కె బషీరా, ఏడుకొండలు, నరేంద్ర, స్థానికులు మల్లెల సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
7
శనివారం 7 డిసెంబర్ 2024

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - చీరాల

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ముక్కోణపు పార్కు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాపట్ల : అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన మహనేత అంబేద్కర్ అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం బాపట్ల జిల్లా నాయకులు కె.నాగేశ్వరావు తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కుల వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కన్వీనర్ కె.శరత్, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.మజుందర్ ,వత్తిదారుల సంఘం జిల్లా నాయకుడు కొండయ్య, ఐద్వా నాయకురాలు సుభాషిణి పాల్గొన్నారు.

మార్టూరు : కులనిర్మూలన ఉద్యమం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాంనగర్ నేతాజీ నగర్ కాలనీలో మైనార్టీసెల్ నాయకుడు గడ్డం మస్తాన్‌వలి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మైలా చిన్న నాగేశ్వరరావు, మహమ్మద్ బాషా, సుజాత, గొట్టిపాటి పవన్‌కుమార్, విజయ్, రామయ్య,ఖాజా, కరిముల్లా నాగూర్ వలి, సుభాని,బాజీ, రబ్బాని, అచ్యుత రామరాజు, మదర్సా పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డివి.లలిత కుమారి, ఎంపిడిఒ ఎస్‌వి. రమణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి టి. ఊహరాణి, ఎఒ సిహెచ్. జలజ, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

యద్దనపూడి :అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం, మండల పరిధిలోని చింతపల్లిపాడు గ్రామంలో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి బత్తుల శారమ్మ మాట్లాడుతూ అంబేద్కర్ మహిళలకు ఆస్తిలో హక్కులు కోసం కషి చేశారని తెలిపారు. ఎంపిడిఒ జావేద్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలుకు అనేక హక్కులు కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ రమేష్ బాబు, చిట్టి బాబు,లక్ష్మణ్ కుమార్,పాఠశాల హెచ్‌ఎం శ్రీలక్ష్మి, ఉపాధ్యాయుడు వెంకట రామయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : దళిత జాతులను కులం – మతం పేరుతో సమాజానికి దూరం చేసిన అగ్రకుల బ్రాహ్మణీయ భావజాలానికి వ్యతిరేకంగా మొదటి మానవ హక్కుల ఉద్యమమే అంబేద్కర్ నడిపిన మహద్ చెరువు పోరాటం అని అఖిల భారత విప్లవ రైతు సంఘం రాష్ట్ర నాయకుఎఐ షేక్ మహమ్మద్ బాషా తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి కుల నిర్మూలన ఉద్యమ నాయకుల ఆధ్వర్యంలో బహుజన మహాకూటమి నాయకులు మైలా చిన నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఉద్యమ దీక్షను ముందుకు తీసుకెళ్లడంలో నేటి పాలకులు విఫలమవుతున్న పరిస్థితులలో అంబేద్కర్ ఆశయాలను ఆచరణాత్మకంగా ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అర్పించే

చీరాలలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

నిజమైన నివాళి అనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుజాత, గొట్టిపాటి పవన్ కుమార్, విజయ్, రామయ్య ఉప్పలపాటి అచ్యుత రామరాజు పాల్గొన్నారు.

అద్దంకి : అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంగ్లా రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి అత్యున్నతమైన రాజ్యాంగం రచన చేసి,అందరికీ సమాన హక్కులు కల్పించారని పేర్కొన్నారు. విద్వాన్ జ్యోతి చంద్రమౌళి మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాలకే కాకుండా ప్రతీ పౌరుడికి, స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, సమాన హక్కులు కల్పించే విధంగా మంచి ఉన్నతమైన రాజ్యాంగం రాసి మనందరికీ అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, కొల్లా భూమేశ్వరి, తాళ్లూరి బాబూ రావు, తమ్మన శ్రీనివాసరావు, అలహరి ప్రసాద్, పి. కోటయ్య పాల్గొన్నారు.

మండల పరిధిలోని బొమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి

కొల్లూరులో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ ఓ కులానికో, మతానికో చెందిన వ్యక్తి కాదని, దేశం మొత్తానికి చెందిన వ్యక్తి అని తెలిపారు. జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలోని అన్ని వర్గాలకు హక్కులు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని మణికేశ్వరం ఎస్‌సి కాలనీలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఎల్.భీమయ్య, తహశీల్దారు, శ్రీచరణ్, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లాపాల్గొన్నారు.

కొల్లూరు :కొల్లూరు సంజీవ నగర్‌లో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సిపిఎంమండల కార్యదర్శి వేములపల్లి వెంకటరామయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజరికం వ్యవస్థ నుంచి స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం పోరాడి మనకంటూ ఒక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పి.నాగమల్లేశ్వరరావు, బొనిగల సుబ్బారావు, పి. మర్యాదరావు ,బి.అంజయ్య ,గ్రామస్తులు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

పర్చూరు : వైసిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మల సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కఠారి అప్పారావు, నాయకులు గాజుల రమేష్, కోటా శ్రీనివాసరావు, యద్దనపూడి హరిప్రసాద్, లంకా శివ, షేక్ కాలేషా, కంచనపల్లి రమేష్, మల్లా శ్రీనివాసరావు, కె. భూషణం, రాజాలు, లింకన్, చంద్ర, బుజ్జి పాల్గొన్నారు. దళిత నాయకులు ఆధ్వర్యంలో బొమ్మల సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడిముక్కల అబ్రహం, నలిగల కిషోర్ బాబు, షేక్ కాలేషా, భూషణం, రాజాలు, లింకన్,న్యూటన్, చంద్ర, బుజ్జి పాల్గొన్నారు.

మేదరమేట్ల : మండల కేంద్రమైన కొరిశపాడు అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.అదేవిధంగా మండల పరిధిలోని మేదరమెట్ల ,సోమవరపాడు గుడిపాడు, దైవాల రావూరు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో గుడిమెట్ల నాగేశ్వరరావు ,దారా ఆంజనేయులు, గుడిమెట్ల రాజు, కె.హనుమంతరావు, అనీల్ కుమార్, మేదరమెట్ల సర్పంచ్ బి. ఎలిసెమ్మ, ఎన్. రామాంజనేయులు, రామారావు, డి.హరిబాబు, పి. కోటేశ్వరరావు, మాజీ సర్పంచి ఆనందరావు పాల్గొన్నారు. .

చెరుకుపల్లి : అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గుల్లపల్లిలో వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గణేష్ క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్, కావూరు, నడింపల్లి, గూడవల్లి గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు టిడిపి, వైసిపి, జనసేన పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎంపిడిఒ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయము, పోలీస్ స్టేషను, వివిధ ప్రభుత్వ కార్యాల యాలు, విద్యాసంస్థలు, ప్రైవేట్ సంస్థల్లోనూ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసినివాళులర్పించారు.

రేపల్లె : అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకమని జై భీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమేష్ రాంజీ తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ రాంజీ మాట్లాడుతూ దేశంలో మెజారిటీ వర్గాలైన ఎస్‌సి,ఎస్‌టి, బీసీ, మైనారిటీ బహుజన వర్గాలకు సమానత్వాన్ని, హక్కులను రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను పూర్తిస్థాయిలో పొందాలంటే రాజ్యాధికారం సాధించే దిశగా బడుగు బలహీనవర్గాలు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది దారం సాంబశివరావు, జై భీమ్ యాక్సెస్ జస్టిస్ కన్వీనర్ దోవా రమేష్ రాంజీ, షేక్ రబ్బాని, కర్ర ప్రతాప్, పెరికల జీవన్ కుమార్, గుమ్మడి కుమార్‌బాబు, మద్దా చిన్న నాంచారయ్య, గురందపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిలో నివాళులర్పిస్తున్న అధికారులు

బాపట్లలో నివాళులర్పిస్తున్న నాయకులు

చెరుకుపల్లిలో నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీహర్ష

విద్యార్థులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి -యద్దనపూడి

యద్దనపూడి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శ్రీహర్ష ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశు భ్రత పాటించి వ్యాధులుకు దూరంగా ఉండాలన్నారు. జంక్‌ఫుడ్ మరియు శీతల పానియాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ సునంద, ఎఎన్‌ఎం షకీలా భాను, పాఠశాల హెచ్‌ఎం రావి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేస్తున్న సేవాసమితి సభ్యులు

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి - చీరాల

చీరాలలోని కోటయ్య అనాధ వద్ధ శరణాలయానికి గుంటూరుకు చెందిన శంభుప్రియా సేవాసమితి చేయూత నందించింది. నిత్యావసర సరుకులు, కూరగాయలు, దుస్తులు, దుప్పట్లు ఇతర వస్తువులు శుక్రవారం అందజేసి తమ దాతత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ గుంటూరులో అనేక ఆశ్రమాలు ఉన్నప్పటికీ వద్దులకు అందజేస్తున్న నిస్వార్ధ సేవను గుర్తించి 15 ఏళ్లగా చీరాల కోటయ్య ఆశ్రమానికి తమ సంస్థ తరుపున సాయం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కన్నయ్య, సుగుణ, శ్రీవైష్ణవి, మౌనిషాసీతా, గాయత్రి, సరస్వతిదేవి ,సీతారత్నం, వేదవతి, మార్కండేయులు, రేణుకాదేవి,రాజేశ్వరి పాల్గొన్నారు.

గుంతల మయంగా మారిన రహదారి

అధ్వానంగా రహదారి

ప్రజాశక్తి -కారంచేడు

మండల పరిధిలోని ఆదిపూడి పంచాయతీలో రెండు గ్రామాలను కలిపే రహదారి అధ్వానంగా తయారైంది. రహదారిపై గుంతలు ఏర్పడటంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే ఈ రహదారిలో రాకపోకలు నరకం కనిపిస్తుంది. ఆదిపూడి నుంచి తిమిదితపాడు వెళ్లేందుకు ఈ రహదారి ప్రధాన మార్గం. ఇదే రహదారిపై విద్యార్థులు పాఠశాలకు వచ్చిపోతుంటారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

క్షేత్రస్థాయిలో భూసమస్యలు పరిష్కారం

కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-చీమకుర్తి

క్షేత్రస్థాయిలో భూసమస్యలకు పరిష్కారం చూపే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఇలపావులూరులో జరిగిన రెవెన్యూ సదస్సులో సంతనూతలపాడు శాసనసభ్యుడు బిఎన్. విజయ్‌కుమార్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నుంచి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సులో వచ్చే అర్జీలకు రశీదులు ఇవ్వటంతో పాటు ఆన్లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. వచ్చిన అర్జీలలో సత్వర పరిష్కారం ఉన్న వాటికి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. సత్వరం పరిష్కారం కాని వాటికి గడువులోపు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమంలో అధికంగా రెవెన్యూ సమస్యలు వస్తున్నాయని, వాటి పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు వేదిక కానున్నాయన్నారు. రెవెన్యూ సదస్సులను పటిష్ఠంగా జరపటానికి ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్.విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తుందన్నారు. సమస్యల పరిష్కారానికి కార్యాలయాల చుట్టూ తిరిగే పని రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి పలికిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, మండల ప్రత్యేక అధికా రి జోసఫ్ కుమార్, తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో రాఘవేంద్ర, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

అంబేద్కర్ జీవితం ఆదర్శనీయం

ఘన నివాళులర్పించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ దేశం కోసం చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ.. వారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఒంగోలు హెచ్‌సిఎం కళాశాల సెంటర్, కలెక్టర్ కార్యాలయం కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, పలు సంఘాల నేతలతో కలిసి పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని.. దేశం కోసం చేసిన సేవలను, త్యాగాలను మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ కృషితో అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కలుగుతూ, పేద, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు వచ్చాయన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు రిజర్వేషన్ ఫలాలు అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని చెప్పారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ నవ భారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహిళా హక్కుల కోసం ఎంతో కృషి చేశారన్నారు. అంబేద్కర్ ఏ ఒక్కరికో చెందిన వ్యక్తి కాదని, ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్‌కు ప్రపంచ దేశాలలో ఘనంగా గౌరవం దక్కుతోందన్నారు. కార్యక్రమాల్లో ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజల, వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు నీలం నాగేంద్రరావు, దాసరి శివాజీ, చప్పిడి వెంగళరావు, కొమ్ము సుజన్ మాదిగ, సుబ్బారావు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం

జేసీ గోపాలకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నివారణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల కట్టడిపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా "ఈగిల్" వ్యవస్థను కూడా ప్రవేశ పెట్టడాన్ని ప్రస్తావించారు. ఈ నెల 7వ తేదీన అన్ని పాఠశాలల్లో జరిగే పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ లోనూ డ్రగ్స్ వినియోగ అనర్థాలను ఒక చర్చనీయ అంశంగా చేర్చాలని ఆదేశించారు. ఒంగోలు జి.జి.హెచ్ లోని డ్రగ్స్ డి ఎడిక్షన్ సెంటర్లో వైద్యులు, సిబ్బంది ఖాళీ పోస్టులను భర్తీ చేసేలా రాష్ట్రప్రభుత్వానికి లేఖ రాస్తామన్నారు. ఏ.ఎస్.పి. నాగేశ్వరరావు మాట్లాడుతూ డ్రగ్స్ నివారణకు పోలీసు శాఖ పరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. నిఘా పెంచామని, ఇతర శాఖలతోనూ సమన్వయం చేసుకుని డ్రగ్స్ అనర్థాలపై ప్రజలలోనూ అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మార్కాపురం సబ్‌కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఆర్డీవోలు పాల్గొన్నారు.

సమావేశంలో జేసీ గోపాలకృష్ణ, ఏఎస్పీ నాగేశ్వరరావు

ముఖ్యమంత్రి పర్యటన కోసం

550 మందితో పటిష్ట బందోబస్తు

ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు శనివారం వస్తున్న నేపథ్యంలో సుమారు 550 మంది పోలీసులతో పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బందికి శుక్రవారం బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర వున్న సూర్యకాళి ఫంక్షన్ హాల్‌లో జిల్లా ఎస్పీ బ్రీఫింగ్ నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ బందోబస్తు గురించి మాట్లాడారు. బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ సంయమనం పాటిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. సమయపాలన పాటిస్తూ.. నిర్దేశించిన సమయానికి విధులకు హాజరై ఉండాలన్నారు. హెలిప్యాడ్ నుండి సభావేదిక ప్రాంతం వరకు ఉన్న పాయింట్లో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. హెలిప్యాడ్, సభా వేదిక వద్ద, పాఠశాల తరగతి గదులు, విద్యార్థుల తల్లులకు రంగ వల్లులు, తండ్రులకు టగ్గాఫ్ వార్ పోటీలు నిర్వహించే ప్రదేశాలలో, పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. రోప్ పార్టీ, రూఫ్ టాప్, ట్రాఫిక్ విధులు చాలాకీలకమని ప్రతి క్షణం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలోకి వచ్చే వారిని ప్రవేశ మార్గాలలో క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వం నుండి అనుమతి పొందిన పాస్‌లు, ఆహ్వాన పత్రాలు వున్నవారిని మాత్రమే లోనికి అనుమతించాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు, సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చెయ్యాలని సూచించారు. బందోబస్తు విధులకు హాజరైన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు మొత్తం సుమారు 550 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వీరిలో ఏడుగురు డిఎస్పీలు, 13 మంది సిఐ,ఆర్.ఐలు, 46 మంది ఎస్.ఐ, ఆర్.ఎస్.ఐ లు వున్నారని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, సీసీఎస్ డిఎస్పీలు రామాంజనేయులు, మొయిన్, జగదీష్ నాయక్ లు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ తుషార్ డూడి

ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయల్ రన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలకు శనివారం వస్తున్న నేపథ్యంలో శుక్రవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెలిప్యాడ్ నుండి మున్సిపల్ ఉన్నత పాఠశాల వరకు సి.యం కాన్వాయి ట్రయిల్ రన్‌ను నిర్వహించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యే తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పాల్గొనే వివిధ కార్యక్రమాల వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ విధులలో వున్న సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

ట్రయల్ రన్ నిర్వహిస్తున్న దృశ్యం

అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జమ్ములపాలెం రోడ్డులోని ఆయన విగ్రహం వద్ద చిత్రపటానికి పూల దండలు వేసి.. ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ ఆగిపోకుండా ధైర్యసాహసాలతో జీవితాన్ని కొనసాగించారన్నారు. కులవివక్షతపై ఆ రోజుల్లో అనేక పోరాటాలు సాగించారన్నారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లి బారిష్టర్ స్థాయికి ఎదిగారన్నారు. భారతదేశంలో జరిగిన స్వాతంత్ర ఉద్యమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రముఖ పాత్ర పోషించి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. భారతదేశంలో జరుగుతున్న సామాజిక రుగ్మతలపై పోరాటం చేసి వెనుకబడిన వర్గాల ప్రజలకు దారిచూపిన దార్శనికుడని అన్నారు. భారతదేశంలో అన్ని మత గ్రంథాల కంటే భారత రాజ్యాంగం ఎంతో గొప్పదన్నారు. కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ భారతదేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు చేపట్టారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలో జన్మించడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. అంబేద్కర్ చేపట్టిన సంస్కరణలను రాబోయే తరాలు కూడా స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ ,అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ దేబోరా, షెడ్యూల్ కులాల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ జె.వెంకటమురళి